బీఆర్ఎస్ రజతోత్సవ పోస్టర్ ఆవిష్కరణ

కోహెడలో పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సింగాపూర్‌లో పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్

కోహెడ, ఏప్రిల్ 21: వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో ఈనెల 27 నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభ వాల్‌పోస్టర్‌ను జిల్లా నాయకుడు గవ్వ వంశీధర్‌రెడ్డి ముద్రించగా, సోమవారం హుజురాబాద్ మండలం సింగాపూర్‌లో మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

కోహెడలో ఆవిష్కరించిన వంశీధర్‌రెడ్డి

కోహెడలో సోమవారం బీఆర్ఎస్ జిల్లా నాయకుడు గవ్వ వంశీధర్‌రెడ్డి రజతోత్సవ సభ వాల్‌పోస్టర్‌ను మండల నాయకులతో కలిసి ఆవిష్కరించారు. మండల నాయకుడు నరేందర్‌రెడ్డి, నాగరాజు, ఆంజనేయులు, మల్లేశం, యాద అశోక్, కుమారస్వామి, తిప్పారపు అనిల్, సురేశ్, రాజు, బాలకిషన్, సుధాకర్‌రెడ్డి, రమేశ్ పాల్గొన్నారు.

సమస్యల సత్వర పరిష్కారానికే ప్రజావాణి

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ మనుచౌదరి

సిద్దిపేట అర్బన్, ఏప్రిల్ 21: సమస్యల సత్వర పరిష్కారానికి ప్రజావాణి దోహదపడుతుందని కలెక్టర్ మనుచౌదరి అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో ప్రజావాణిలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి ఆయన వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజలు ప్రజావాణి ద్వారా అందజేసిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హతల మేరకు వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి మొత్తం 44 దరఖాస్తులు స్వీకరించినట్లు అధికారులు వెల్లడించారు. కార్యక్రమంలో డీఆర్‌వో నాగరాజమ్మ, డీఆర్డీవో జయదేవ్ ఆర్య, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికే భూ భారతి

మాట్లాడుతున్న బక్కి వెంకటయ్య

మిరుదొడ్డి, ఏప్రిల్ 21: భూ సమస్యలు పరిష్కరించడానికే భూభారతి చట్టం తెచ్చారని ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, కలెక్టర్ మనుచౌదరి తెలిపారు. సోమవారం మిరుదొడ్డి రైతు వేదికలో భూభారతి చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పల్లెల్లోని భూములకు సంబంధించిన సమస్యలను పరిష్కరించడానికి భూభారతి చట్టం ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అబ్దుల్ అమీద్, ఆర్డీవో సదానందం, తహసీల్దార్ ఉదయశ్రీ, ఏవో మల్లేశం, ఆయా పార్టీల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

చిన్నారులు పౌష్టికాహారం తీసుకోవాలి

కొమురవెల్లి: ఐనాపూర్‌లో పోషణ్ పక్వాడలో పాల్గొన్న ఐసీడీఎస్ అధికారులు

గుర్రాలగొంది అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడలో పాల్గొన్న అధికారులు

కొమురవెల్లి, ఏప్రిల్ 21 : చిన్నారులు పౌష్టికాహారం తీసుకోవాలని సీడీపీవో రమాదేవి సూచించారు. సోమవారం మండలంలోని ఐనాపూర్‌లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు.చిరుధాన్యాల వల్ల కలిగే ప్రయోజనాలు, వినియోగంపై అవగాహన కల్పించారు. అనంతరం జైన నరేశ్ సహకారంతో గర్భిణులకు సీమంతం, చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఉమాదేవి, మెడికల్ అధికారి హరిత, అంగన్‌వాడీ టీచర్లు, ప్రభుత్వ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సిద్దిపేటలో..

సిద్దిపేట, ఏప్రిల్ 21: గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల పుట్టబోయే పిల్లలు ఆరోగ్యంగా జన్మిస్తారని కౌన్సిలర్ బింగి బాల్‌లక్ష్మీరాజేశం అన్నారు. పట్టణంలోని 10వ వార్డు సుభాష్‌నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడలో భాగంగా గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ స్వప్న, అంగన్‌వాడీ కార్యకర్తలు రేణుక, శాంతాబాయి పాల్గొన్నారు.

గుర్రాలగొందిలో ..

నారాయణరావుపేట, ఏప్రిల్ 21: గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకుంటేనే ఆరోగ్యంగా ఉంటారని సూపర్‌వైజర్ వసంత అన్నారు. మండలంలోని గుర్రాలగొంది అంగన్‌వాడీ సెంటర్‌లో పోషణ్ పక్షం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో క్రై ఫౌండేషన్ ప్రతినిధులు లావణ్య, రాజలింగం, పంచాయతీ కార్యదర్శి అరుణ, ఏఎన్ఎం సాయమ్మ, ఆశ వర్కర్లు లలిత, శంకరవ్వ, అంగన్‌వాడీ టీచర్లు చిలుక, రేణుక, అంజమ్మ పాల్గొన్నారు.

తెలుగు భాషను రక్షించాలి

వినతి పత్రాన్ని అందిస్తున్న తెలంగాణ రచయితల వేదిక ప్రతినిధులు

సిద్దిపేట టౌన్, ఏప్రిల్ 21: తెలుగు భాషను కనుమరుగు చేయాలనుకోవడం అవివేకమే అవుతుందని, ఆ భాషను రక్షించాలని తెలంగాణ రచయితల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు కొండి మల్లారెడ్డి అన్నారు. ఇంటర్మీడియెట్‌లో సంస్కృతాన్ని ద్వితీయ భాషగా అనుమతించే నిబంధనకు నిరసనగా తెలంగాణ రచయితల వేదిక అన్ని జిల్లాల్లో కలెక్టర్లకు వినతిపత్రాలు అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. సోమవారం సిద్దిపేట కలెక్టరేట్‌లో వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతరం కొండి మల్లారెడ్డి మాట్లాడుతూ.. శాతవాహనుల కాలం నుంచి తెలుగు భాష మనుగడలో ఉందన్నారు. తెలంగాణ ఉద్యమంలో భావజ్వాల వ్యాప్తికి తెలుగు ఉపయోగపడిందని గుర్తుచేశారు. రాష్ట్రవ్యాప్తంగా నిరసనలతో ఉద్యమిస్తామని హెచ్చరించారు. మహ్మద్‌పాషా, ప్రవంతి మహిపాల్, యాదగిరి, నరసింహారెడ్డి, ప్రవీణ్,మహేందర్, అశోక్ రాజు, స్వామి, ఉమాశంకర్, రాజు, సంతోష్, కనకయ్య పాల్గొన్నారు.

విహాన్‌రామ్ అరుదైన రికార్డు



అమృత్‌సర్‌లో ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డుతో విహాన్‌రామ్

మద్దూరు(ధూళిమిట్ట), ఏప్రిల్ 21: ధూళిమిట్ట మండలంలోని హనుమతండాకు చెందిన జాటోత్ తిరుపతినాయక్ కుమారుడు జాటోత్ విహాన్‌రామ్‌కు ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్-2025లో చోటు లభించింది. పంజాబ్ రాష్ట్రంలోని అమృత్‌సర్‌లో జరిగిన కార్యక్రమంలో అతడు రికార్డు నెలకొల్పారు. ఆఫ్రికా ఖండంలోని కిలిమంజారో, హిమాచల్ ప్రదేశ్‌లోని పాతాల్సు పర్వతాలను విహాన్‌రామ్ అధిరోహించడంతో ఈ మేరకు ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్‌లో చోటు కల్పించారు. గతంలో ఇండియా బుక్ ఆఫ్ రికార్డులో కూడా విహాన్‌రామ్ చోటు సంపాదించాడు. ఇటీవల రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ రాజ్‌భవన్‌లో విహాన్‌రామ్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డులో తొమ్మిదేండ్లలో తన కుమారుడు విహాన్‌రామ్‌కు చోటు దక్కడంపై తండ్రి తిరుపతినాయక్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ రికార్డును తన కోచ్ మహిపాల్‌రెడ్డికి అంకితమిస్తున్నట్లు విహాన్‌రామ్ తెలిపారు.

- తడిసిన వరిధాన్యం.. దెబ్బతిన్న పంటలు
- విద్యుత్ సరఫరాకు అంతరాయం

వడగండ్ల వాన బీభత్సం

మద్దూరు: జాలపల్లిలోని కొనుగోలు కేంద్రంలో తడిసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ మధుసూదన్

జగదేవ్‌పూర్‌లో కూలిన రేకుల షెడ్డు

జగదేవ్‌పూర్‌లో రోడ్డుపై కూలిన చెట్లు

మద్దూరు(ధూళిమిట్ట), ఏప్రిల్21: ధూళిమిట్ట మండల కేంద్రంతో పాటు జాలపల్లి, తోర్నాల, లింగాపూర్ గ్రామాల్లో సోమవారం సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడిన గాలివాన కురిసింది. కొంతసేపు వడగండ్ల వాన పడింది. వడగండ్ల వర్షానికి ధాన్యం, మామిడికాయలు నేలరాలాయి. గాలిదుమారం ధాటికి చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకూలాయి. ధూళిమిట్టకు చెందిన జెల్ల స్వరూప, కమ్మరి లక్ష్మీనారాయణకు చెందిన రేకుల ఇంటి పైకప్పులు లేచిపోయాయి. దీంతో ఇంట్లోని సామగ్రి ధ్వంసమైంది. అదే గ్రామానికి చెందిన బలిజ కనకలింగానికి చెందిన కారుపై భారీ వృక్షం విరిగి పడడంతో నుజ్జునుజ్జయింది. వర్షానికి ఆయా గ్రామాల కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తడిసింది. జాలపల్లిలో తడిసిన ధాన్యాన్ని తహసీల్దార్ సింహాచలం మధుసూదన్ పరిశీలించారు. వడగండ్ల వాన వల్ల ధూళిమిట్టతో పాటు జాలపల్లి, తోర్నాలను అతలాకుతలం చేసింది.

వడగండ్ల వానకు పంట నష్టం

జగదేవ్‌పూర్, ఏప్రిల్ 21: ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. దీంతో చేతికొచ్చిన వరిపంట నెలకొరిగింది. మండల కేంద్రంలో చెట్లు విరిగిపడడంతో పాటు గాలివాన బీభత్సవానికి మండల కేంద్రంలోని దుకాణాల సముదాయాల రేకులషెడ్ కూలింది. తహసీల్దార్ కార్యాలయ ఆవరణలోని చెట్లు విరిగిపడ్డాయి. మండలంలోని పీర్లపల్లి, ధర్మారం, గొల్లపల్లి, అలిరాజ్‌పేట, నిర్మల్‌నగర్, దౌలాపూర్‌లో వడగండ్ల వాన బీభత్సం సృష్టించింది. ఆయా గ్రామాల్లో వరిధాన్యం తడిసింది. మామిడి తోటల్లో కాయలు గాలివానకు రాలాయి. మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో విద్యుత్ వైర్లు తెగిపడ్డాయి. విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.

హుస్నాబాద్‌లో..

హుస్నాబాద్‌టౌన్,ఏప్రిల్ 21: హుస్నాబాద్ తోపాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి అనేక మంది రైతులు వివిధ వాహనాల ద్వారా ధాన్యాన్ని తీసుకువచ్చి హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్‌యార్డులో ఆరబోశారు. వందలాది క్వింటాళ్ల ధాన్యం మార్కెట్‌యార్డులో నిల్వ ఉండగా, మరికొంత ధాన్యం బస్తాల్లో నింపుతున్న క్రమంలోనే సోమవారం కురిసిన భారీ వర్షానికి ధాన్యం తడిసి కొట్టుకుపోయింది. మార్కెట్‌యార్డులో ప్లాట్‌ఫాం నిర్మాణం సక్రమంగా లేకపోవడం, కాల్వలను సరిగ్గా నిర్మించకపోవడంతో ధాన్యం కొట్టుకుపోయిందని రైతులు ఆరోపిస్తున్నారు.

తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

భారీవర్షం కారణంగా తడిసిన ధాన్యాన్ని తక్షణమే కొనుగోలుచేయాలని బీఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున్‌రెడ్డి డిమాండ్ చేశారు. మార్కెట్‌యార్డులో తడిసిన ధాన్యాన్ని బీఆర్ఎస్ నాయకులు సోమవారం సాయంత్రం పరిశీలించారు.

హుస్నాబాద్ టౌన్: తడిసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్‌యార్డులో సరైన సౌకర్యాలు కల్పించడం లేదన్నారు. కొనుగోళ్లు వేగవంతం చేయక ధాన్యం తడిసి కొట్టుకుపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ కోఆప్షన్ సభ్యుడు అయిలేని శంకర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు మేకల వికాస్‌యాదవ్ ఉన్నారు.

నాడు మున్సిపల్ చైర్మన్.. నేడు ఏఎంసీ చైర్మన్

గత జనవరిలో శంకుస్థాపన చేస్తున్న మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, కౌన్సిలర్ వరలక్ష్మి (ఫైల్)

నేడు ఏఎంసీ చైర్మన్ నరేందర్‌రెడ్డి చేతుల మీదుగా సీసీ రోడ్డుకు శంకుస్థాపన

- ఒకే పనికి రెండుసార్లు శంకుస్థాపన

గజ్వేల్, ఏప్రిల్ 21: మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్ మూడో వార్డులో రూ.10లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్డుకు జనవరిలో మున్సిపల్ చైర్మన్ ఎన్సీ రాజమౌళి, కౌన్సిలర్ వరలక్ష్మీకనకయ్య శంకుస్థాపన చేశారు. అదే ప్రదేశంలో సీసీ రోడ్డు నిర్మాణానికి మరోసారి సోమవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో రెండోసారి కొబ్బరికాయలు కొట్టడంపై కాలనీవాసుల నుంచి విమర్శలు వస్తున్నాయి. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరై టెండర్ పూర్తయిన తర్వాతనే శంకుస్థాపన పనులను మున్సిపల్ చైర్మన్ ఆధ్వర్యంలో పూర్తిచేశారు.

ధాన్యాన్ని వెంట వెంటనే కొనుగోలు చేయాలి

తంగల్లపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న తిరుపతిరెడ్డి

కోహెడ, ఏప్రిల్ 21: ధాన్యాన్ని వెంట వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భీంరెడ్డి తిరుపతిరెడ్డి సిబ్బందికి సూచించారు. మండలంలోని తంగల్లపల్లిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఆయన సందర్శించారు. కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని సేకరిస్తున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి 15 రోజులు గడుస్తున్నా బస్తాలు రవాణా చేయకపోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు న్యాయం చేయడానికి ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు నాయకులు పిల్లి నర్సయ్య, పరివేద కొమురయ్య, మహ్మద్ అబ్దుల్‌రఫీ, కొత్తురి యాదగిరి, బాలేందర్, బాబు, సీపీలు బత్తిని రేఖ, జాగిరి స్వరూప పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే గుణాత్మక విద్య

గౌరాయపల్లిలో గ్రాడ్యుయేషన్ డేలో పాల్గొన్న విద్యార్థులు

కొమురవెల్లి, ఏప్రిల్ 21: ప్రభుత్వ పాఠశాలల్లోనే గుణాత్మక విద్య సాధ్యమని కొమురవెల్లి ఎంఈవో రమేశ్ అన్నారు. సోమవారం మండలంలోని గౌరాయపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో స్కూల్ హెచ్ఎం చంద్రయ్య అధ్యక్షతన గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య దొరుకుతుందన్నారు. ప్రతిఒక్కరూ తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లోనే చేర్పించాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థులకు ఉత్తీర్ణత ధ్రువీకరణ పత్రాలను ఎంఈవో రమేశ్, ఉపాధ్యాయులతో కలిసి అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కొడకండ్ల పాఠశాలలో సమ్మర్ క్యాంపు

కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు, గ్రామస్తులు

గజ్వేల్, ఏప్రిల్ 21: మండలంలోని కొడకండ్ల ప్రాథమిక పాఠశాలలో ఈ నెల 24 నుంచి మే 15వరకు ఉచిత సమ్మర్ క్యాంపు నకు సంబంధించిన కరపత్రాన్ని సోమవారం పాఠశాలలో ఆవిష్కరించారు. రోజూ ఉదయం 8 గంటల నుంచి 11గంటల వరకు క్యాంపులో విద్యార్థులకు మెళకువలు నేర్పించనున్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఎల్‌కేజీ, యూకేజీ, నర్సరీ తరగతులను ఇంగ్లిష్ మీడియంలో ప్రారంభిస్తున్నట్లు హెచ్ఎం మధునాల శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో గజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు శ్రీశైలం, మాజీ సర్పంచ్ మహేందర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ అంజియాదవ్, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, భాస్కర్ పాల్గొన్నారు.

అందుబాటులోకి ఎస్‌బీఐ సేవలు

- కొమురవెల్లి మల్లన్న భక్తులకు తప్పనున్న తిప్పలు
- ఆధునిక టెక్నాలజీతో ఏటీఎం ఏర్పాటు

కొమురవెల్లి మల్లన్న ఆలయ సమీపంలో ఏర్పాటు చేసిన ఎస్‌బీఐ

చేర్యాల, ఏప్రిల్ 21: దశాబ్దకాలంగా కొమురవెల్లి మండల ప్రజలు ఎదురుచూస్తున్న బ్యాంకు సేవలు అందుబాటులోకి రానున్నాయి. దీంతో మండల ప్రజలతో పాటు కొమురవెల్లి మల్లన్న భక్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. చేర్యాల ఉమ్మడి మండలంలో కొమురవెల్లి కొనసాగిన సమయంలో కొమురవెల్లిలో ఏపీజీవీబీ ఖాతాదారులకు సేవలందించేది. బ్యాంకుల విస్తరణలో భాగంగా కొమురవెల్లిలో ఎస్‌బీఐ ఇటీవల నూతన బ్రాంచ్ ఏర్పాటు చేయడంతో ప్రజలకు బ్యాంకు సేవల కోసం చేర్యాల, సిద్దిపేట పట్టణాలకు వెళ్లాల్సిన పనిలేకుండా పోయింది. కొమురవెల్లి మల్లన్న దర్శనం కోసం క్షేత్రానికి వచ్చే భక్తులకు ఏటీఎం లేక చేర్యాల లేదా సిద్దిపేటకు వెళ్లాల్సి వచ్చేది. తాజాగా బ్యాంకు సేవలు ఈనెల 28 నుంచి అందుబాటులోకి రానుండడంతో మల్లన్న భక్తులకు ఆలయ సమీపంలోనే చేర్యాల-కొమురవెల్లి ప్రధాన రహదారి పక్కనే బ్యాంకును ప్రారంభించారు. ఇదే ప్రదేశంలో ఆధునిక టెక్నాలజీతో ఏటీఎం ఏర్పాటు చేసి సేవలందించనున్నారు. కొమురవెల్లి మండలంలోని 11 గ్రామాల ప్రజలే కాకుండా రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చే భక్తులకు ఎస్‌బీఐ సేవలు అందనుండడంతో ఆలయ వర్గాలు హర్షం వ్యక్తం చేశాయి.

హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్‌యార్డులో తడిసిన ధాన్యాన్ని దగ్గరికి చేర్చుస్తున్న రైతు

ధూళిమిట్టలో కారుపై పడిన భారీ వృక్షం

నోటిఫికేషన్ విడుదల చేయాలి

మురళికి వినతి పత్రం అందజేస్తున్న శంకర్, పేరెంట్స్ కమిటీ నాయకులు

మిరుదొడ్డి, ఏప్రిల్ 21: హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల ప్రవేశాల కోసం ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేయడం లేదని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి (డీబీఎఫ్) శంకర్ అన్నారు. సోమవారం రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ అకునూరి మురళికి దళిత బహుజన ఫ్రంట్, పేరెంట్స్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025-26 విద్యా సంవత్సరం ప్రారంభమై నప్పటికీ నేటికి నోటిఫికేషన్ విడుదల చేయక ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు ఆందోళన చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు ప్రతి సంవత్సరం నిర్వహణ కింద రూ. 10,750 కాకుండా రూ.25 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ నాయకులు జగన్, రామచంద్రం, వెంకన్న, వినిత్, రామకృష్ణ పాల్గొన్నారు.

ఏఎంసీ పాలకవర్గం నియామకం

ములుగు, ఏప్రిల్ 21: వంటిమామిడి వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం నియామకమైంది. కమిటీ చైర్‌పర్సన్‌గా విజయ, వైస్ చైర్మన్‌గా ప్రభాకర్, పాలకవర్గ సభ్యులుగా శ్రీనివాస్, మహేందర్, నర్సింహారెడ్డి, మల్లేశ్, నర్సారెడ్డి, శ్రీనివాస్, శంకర్‌రావు, యాదగిరి, నర్సింహులు, భిక్షపతి, సయ్యద్ వాజీద్, శశికాంత్‌రెడ్డి, చైర్మన్ పీఏసీఎస్ ములుగు, జిల్లా మార్కెటింగ్ అధికారి, ఏడీపీ ములుగు, ప్రత్యేకాధికారి చిన్నతిమ్మాపూర్‌ను నియమిస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీచేసింది. ములుగు మండలం వంటిమామిడిలోని మార్కెట్ కమిటీ కార్యాలయంలో సభ్యులకు నియామక పత్రాలు అందజేయగా, ఈ మేరకు నూతన కమిటీ సభ్యులు బాధ్యతలు స్వీకరించారు.

డ్రైనేజీలను వెంటనే శుభ్రంచేయాలి

సిద్దిపేట,ఏప్రిల్ 21: డ్రైనేజీలను వెంటనే శుభ్రం చేయాలని మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్‌కుమార్ పారిశుధ్య సిబ్బందిని ఆదేశించారు. సోమవారం పట్టణంలోని 11, 12, 5వ వార్డుల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖాళీ స్థలాల్లో పిచ్చిమొక్కలు, చెట్లు తొలిగించి శుభ్రం చేసుకునేలా యజమానులకు నోటీసులు జారీ చేయాలని టౌన్ ప్లానింగ్ సిబ్బందిని ఆదేశించారు. 12వ వార్డులో చెత్తను ఎప్పటికప్పుడు తొలిగించాలని జవాన్‌కు సూచించారు. షాపు బయట చెత్తను గమనించి వారిని పిలిపించి చెత్తను అక్కడి నుంచి తీసివేయించారు. మళ్లీ ఇలాంటివి పునరావృతమైతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శ్రీనగర్ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీపై వచ్చిన ఫిర్యాదుల మేరకు ఆయన యూజీడీని పరిశీలించారు. ఏఈ శ్రీనాథ్, సిబ్బంది పాల్గొన్నారు.

ఆవిష్కరణలతో సత్తాచాటాలి

మాట్లాడుతున్న కృషికల్ప సీఈవో పాటిల్

సిద్దిపేట టౌన్,ఏప్రిల్ 21: నూతన ఆవిష్కరణలతో సత్తాచాటలని కృషికల్ప సీఈవో పాటిల్ విద్యార్థులకు సూచించారు. సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం ప్రపంచ ఆవిష్కరణ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నూతన ఆవిష్కరణల్లో భారతదేశం ప్రపంచ దేశాలతో పోటీపడుతుందన్నారు. విద్యార్థులు కొత్త ఆలోచనలతో ఆవిష్కరణలకు పదునుపెట్టాలని పిలుపునిచ్చారు. అంతకుముందు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సునీత విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ అయోధ్యరెడ్డి, గురుచరణ్‌దాస్, అధ్యాపకులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మించాలని వినతి

కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కాలనీవాసులు

గజ్వేల్, ఏప్రిల్ 21: పట్టణంలోని 15వ వార్డు సత్య ఫంక్షన్‌హాల్ నుంచి సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని కాలనీవాసులు సోమవారం కమిషనర్ నర్సయ్యకు వినతి పత్రం అందజేశారు. వర్షాలు పడితే కాలినడకన వెళ్లలేని పరిస్థితి ఉందని, కాలనీలో చాలా వరకు ఇండ్లు ఉన్నాయని, అధికారుల దృష్టికి పలుమార్లు సమస్యను తీసుకువెళ్లినా పరిష్కరించ లేదని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎల్లయ్య, సీపీఎం నాయకుడు రాజేశం పాల్గొన్నారు.

ఒగ్గు కళాకారుడు సారయ్యకు సన్మానం

సారయ్యను సన్మానిస్తున్న కుర్మసంఘం పెద్దలు

మద్దూరు(ధూళిమిట్ట), ఏప్రిల్ 21: మద్దూరు మండలం లద్నూర్ గ్రామానికి చెందిన ఒగ్గు కళాకారుడు రాగుల సారయ్యకు ఇటీవల నైజీరియా దేశం గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది. సోమవారం గ్రామంలోని బీరప్ప ఆలయం వద్ద కుర్మ సంఘం ఆధ్వర్యంలో రాగుల సారయ్యను సన్మానించారు. కార్యక్రమంలో పెద్దకుర్మ నంద శ్రీనివాస్, సంఘం అధ్యక్షుడు కర్రె బుచ్చయ్య, ఉపాధ్యక్షుడు బేజాడి బాలమల్లు, ప్రధాన కార్యదర్శి గెల్ల మల్లేశం, కులపెద్దలు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

మద్దూరు(ధూళిమిట్ట), ఏప్రిల్ 21: మద్దూరు మండలం లద్నూర్‌లో విద్యుదాఘాతంతో మృతిచెందిన మచ్చ యాదగిరి కుటుంబ సభ్యులను మద్దూరు మాజీ ఎంపీపీ బద్దిపడిగె కృష్ణారెడ్డి సోమవారం పరామర్శించారు. రూ. 5వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. మృతుడి కుటుంబీకులను విద్యుత్‌శాఖ ఏఈ రాజు పరామర్శించారు. ప్రభుత్వపరంగా పరిహారం అందేలా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

విద్యార్థులకు బ్యాగులు, పుస్తకాలు పంపిణీ

కొండపాక, ఏప్రిల్ 21: మండలంలోని బందారంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నూజివీడు సీడ్స్ సీఎస్ఆర్ సహకారంతో సోమవారం విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగులు, వాటర్‌బాటిళ్లు, చెత్తిర్లు, ఎగ్జామ్ ప్యాడ్స్‌ను నూజివీడ్ సీడ్స్ ప్రతినిధి అశోక్ అందజేశారు. కార్యక్రమంలో దుర్గయ్య, కరుణాకర్, గంగాధర్, వెంకటేశ్, నరేశ్‌గౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దేశవ్యాప్త సమ్మె కరపత్రం ఆవిష్కరణ

మిరుదొడ్డి (అక్బర్‌పేట-భూంపల్లి), ఏప్రిల్ 21: కేంద్రం కార్మికుల పొట్ట కొడుతూ పబ్బం గడుపుతుందని సీఐటీయూ జిల్లా కార్యదర్శి గోపాల స్వామి అన్నారు. మే 20 తేదీన నిర్వహించే దేశవ్యాప్త సమ్మె కరపత్రాన్ని సోమవ